మూడు నియోజకవర్గల్లోని డివిజన్లకు అధ్యక్షుల ఎంపిక

అంబర్‌పేట: బీజేపీ సెంట్రల్‌ జిల్లా పరిధిలోని మూడు నియోజకవర్గల్లో ఉన్న డివిజన్లకు అధ్యక్షులను ఎంపిక చేసినట్లు గురువారం ఓ ప్రకటనలో పేన్నారు. వీరి ఎంపికకు ఎన్నికల అధికారులుగా శ్రీకాంత్‌ జోగ్రీగాల, పందిరల ప్రశాంత్‌, చిట్టి శ్రీధర్‌లు వ్యవహరించారు.

జూబ్లీహిల్స్‌ నియోజకవర్గం

జూబ్లీహిల్స్‌ నియోజకవర్గంలోని షేక్‌పేట డివిజన్‌కు పూస రాకేశ్‌, జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా జి.శివకుమార్‌, యూసుఫ్‌గూడ డివిజన్‌కు బి.రాజశేఖర్‌, జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా కె.చంద్రమోహన్‌, వెంగళరావు నగర్‌ డివిజన్‌కు ఎస్‌.నవీన్‌కుమార్‌, జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా ఎన్‌.విజయకుమార్‌, ఎర్రగడ్డ డివిజన్‌కు బుట్టల విజయకుమార్‌, జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా ఈ రాజేశ్‌, రహమత్‌నగర్‌ డివిజన్‌కు టి.లక్ష్మణ్‌, జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా ఎస్‌.కనకరాజు, బోరబండ డివిజన్‌కు కొత్త వెంకటేశం, జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా శ్రవణ్‌కుమార్‌ పూజారి.

ఖైరతాబాద్‌ నియోజకవర్గం..

జూబ్లీ హిల్స్‌ డివిజన్‌కు ఎం.శ్రీనివాస్‌, జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా ఎస్‌.అనిల్‌కుమార్‌, ఖైరతాబాద్‌ డివిజన్‌కు ఏ.ఆదర్శ్‌ వంశీకర్‌, జిల్లా కౌన్సిల్‌ సభ్యులుగా నర్సింహగౌడ్‌, సోమాజిగూడ డివిజన్‌కు గొల్లపల్లి సూర్య వినయాక్‌, జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా వేణు, వెంకటేశ్వర కాలనీ డివిజన్‌కు చెట్టిపల్లి విజయకుమర్‌, జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా సర్వోత్తమరెడ్డి, బంజారాహిల్స్‌ డివిజన్కు ఏ.వినయ్‌ముదిరాజ్‌, జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా శ్రీకాంత్‌ యాదవ్‌.

నాంపల్లి నియోజకవర్గం..

ఆసిఫ్‌నగర్‌ డివిజన్‌కు చెన్నబత్తిన ముఖేష్‌ జిల్లా కౌన్సిల్‌ సభ్యుడిగా బి. ఐలయ్య, విజయనగర్‌కాలనీ డి.ఆనంద్‌రావు, జిల్లా కౌన్సిల్‌ సభ్యులుగా జె.శశికాంత్‌, ఆహ్మద్‌నగర్‌ డివిజన్‌కు కె.వినద్‌కుమార్‌, జిల్లా కౌన్సిల్‌ సభ్యులుగా కె.శేఖర్‌, రెడ్‌హిల్స్‌ డివిజన్కు దరంసింగ్‌, జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా కోల్లూరు క్రాంతి, గూడిమల్కాపూర్‌ డివిజన్‌కు దేవర వంశి, జిల్లా కౌన్సిల్‌ మెంబర్‌గా ధీరజ్‌ ఎంపికయ్యారు.

బతుకమ్మకుంటలో వీహెచ్‌ఆర్‌ స్పోర్ట్స్‌ కాంప్లెక్స్‌ నిర్మించాలి

అంబర్‌పేట: బతుకమ్మ కుంట పరిరక్షణ కోసం తీవ్రంగా కృషి చేసిన మాజీ ఎంపీ, కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకులు వి.హనుమంతరావు పేరిట అక్కడే వీహెచ్‌ఆర్‌ స్పోర్ట్స్‌ కాంప్లెక్స్‌ ఏర్పాటు చేయాలని తెలంగాణ జూనియర్‌ కాలేజీ ఫిజికల్‌ డైరెక్టర్స్‌ అసోసియేషన్‌ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్‌ బి.లక్ష్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. గతంలో వీహెచ్‌ రాష్ట్ర క్రీడా మంత్రిగా సేవాలందించి, క్రీడల అభివృద్ధికి పాటు పడ్డారని లక్ష్మయ్య గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బతుకమ్మ కుంటలో స్పోర్ట్స్‌ కాంప్లెక్స్‌ నిర్మిస్తే యువతకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పద్మశాలీల ఐక్యతలో రామశ్రీనివాస్‌ కృషి ఎనలేనిది

ముషీరాబాద్‌: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రామశ్రీనివాస్‌ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలీల ఐక్యతకు, పద్మశాలీల సమస్యల పరిష్కారానికి చేసిన కృషి మరువలేనిదని సంఘం రాష్ట్ర కోశాధికారి బింగి నవీన్‌ కొనియాడారు. గురువారం భోలక్‌పూర్‌లో పద్మశాలి సంఘం కార్యాలయంలో దివంగత రామశ్రీనివాస్‌ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నారాయణ, కృష్ణమూర్తి, సుధాకర్‌, నవీన్‌కుమార్‌, పుండరీకం, కృష్ణ, శ్రీకాంత్‌, వినోద్‌కుమార్‌, రాజు, విజయ్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

ఓం నమో నారాయణాయ..

● ముక్కోటి ఏకాదశికి దేవాలయాలు ముస్తాబు ● నేడు ఆలయాల్లో భక్తులకు ఉత్తర ద్వార దర్శనాలు



చిక్కడపల్లిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం



కృష్ణ మందిరంలో రాధాకృష్ణులు



చిక్కడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పందిరి, క్యూలైన్లు



సీతారాముల మూలవిరాట్‌

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 10న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు అలయ ఈవో ఎస్‌.అన్నపూర్ణ తెలిపారు. గురువారం ఆలయ సూపరింటెండెంట్‌ రమేష్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ... ముక్కోటి ఏకాదశి రోజున లక్ష మందికి పైగా స్వామివారిని దర్శించుకుంటారని పేర్కొన్నారు. ఈ దఫా సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా జీహెచ్‌ఎంసీ, జలమండలి, విద్యుత్‌, చిక్కడపల్లి పోలీసులు, ట్రాఫిక్‌ పోలీసుల సహకారంతో ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఈనెల 9న అర్ధరాత్రి దాటాక 2గంటలకు శ్రీవారికి ప్రత్యేక అభిషేకం, స్వామి, అమ్మవారులకు కల్యాణం జరుగుతుందని తెలిపారు. వేకువజామున 4గంటల నుంచి భక్తులకు దర్శన సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. రాత్రి 10.30 గంటల వరకు దర్శనాలు కొనసాగుతాయని తెలిపారు. వీఐపీ దర్శనం కోసం ప్రత్యేక క్యూలైన్‌లు ఏర్పాటు చేశామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ లక్ష్మణ్‌, ఎంపీ. అనిల్‌ కుమార్‌యాదవ్‌, ఎమ్మెల్యే ముఠాగోపాల్‌, అంజన్‌కుమార్‌లకు ఆహ్వాన పత్రికలు పంపినట్లు తెలిపారు.

◆ న్యూరామాలయం ముస్తాబు

నల్లకుంట: ముక్కోటి ఏకాదశికి న్యూనల్లకుంటలోని శ్రీ సీతారాంజనేయ సరస్వతి దేవాలయంలో అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌ జమలాపురం గోపాల రావు తెలిపారు. గురువారం ఆయన సాక్షితో మాట్లాడుతూ.. శుక్రవారం ఉదయం 3 గంటలకు స్వామివారికి అభిషేకం ఉంటుందని, 5.50 గంటలకు ఉత్తర ద్వార దర్శనం ఉంటుందన్నారు. ఉదయం 9గంటలకు స్వామి అమ్మవార్ల ఊరేగింపు ఉంటుందన్నారు. కృష్ణమందిరం వద్ద మహిళలచే విష్ణు సహస్రనామ పారాయణ ఉంటుందని తెలిపారు. భక్తులు క్యూ పద్ధతిలో స్వామి అమ్మవార్లను దర్శించుకోవాలని సూచించారు. శేషతల్పం మీద శయనించే విష్ణుమూర్తిని దర్శించుకోవడానికి వైకుంఠానికి తరలివెళ్లే ముక్కోటి దేవలతో కలిసి స్వామి భూలోకానికి వచ్చే శుభ సందర్భమే వైకుంఠ ఏకాదశి అని వివరించారు. పరమ పవిత్రమైన ఈ రోజున ఉత్తర ద్వార దర్శించుకుంటే జన్మజన్మల పాపాలు తొలగిపోయా పుణ్య లోకా ప్రాప్తి లభిస్తుందని భక్తుల విశ్వాసమని చెప్పారు. శ్రీ మహావిష్ణువు దర్శనం తర్వాత పూజ చేసి ఉపవాస ఉంటే అఖండ ఐశ్వర్యం సిద్ధిస్తుందని పురాణాలు చెబుతున్నాయని అన్నారు.

◆ ఉదయం 5గంటల నుంచే...



ముక్కోటి ఏకాదశికి ముస్తాబైన న్యూ రామాలయం

చిక్కడపల్లి: వైకుంఠ ఏకదాశి పర్వదినాన్ని పురస్కరించుకొని వివేక్‌నగర్‌ ఆంజనేయస్వామి ఆలయం, లక్ష్మీగణపతి దేవాలయంలో ఉదయం 5గంటల నుంచే ఉత్తర ద్వార దర్శనం కల్పించనున్నట్లు ఆలయ చైర్మన్‌ జానకి సుధాకర్‌, ఈవోలు ఎం.దేవనాథం, పి.లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రత్యేక క్యూలైన్‌లు భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కల్గకుండా ఏర్పాట్లు చేశామన్నారు. సాయంత్రం 6గంటలకు ప్రత్యేక విష్ణు, లలిత సహ్రస నామ పారాయణాలు చేస్తారని తెలిపారు. ఈ వైకుంఠ ఏకాదశిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలయాల అర్చకులు బుగ్గ లక్ష్మీపతిశర్మ, కందళ వెంకటాద్రి, ఇ.కాశీనాథ్‌శర్మ, భవనంద శర్మ, జగన్‌మోహనచార్యులు, గోపాలచారి, బుచ్చమచారి, రామాచారి, నర్సింహమూర్తి, భక్త బృందం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలను ఉద్ధృతం చేయాలి



ఓంకార్‌ భవన్‌లో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న మద్దికాయల అశోక్‌

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలని ఎంసీపీఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్‌ పిలుపునిచ్చారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని ఓంకార్‌ భవన్‌లో జరిగిన సదస్సులో మద్దికాయల అశోక్‌ మాట్లాడుతూ... ప్రజా సంఘాల కార్యకర్తలు నీళ్లల్లో చేపల్లాగా కాకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను అధ్యాయనం చేస్తూ పోరాటాలు చేయాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటు సంస్థలను ప్రోత్సహిస్తూ దోపిడీకి గురిచేస్తోందని విమర్శించారు. ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ... కాంగ్రెస్‌ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో గోనె కుమారస్వామి, వరికుప్పల వెంకన్న, కుంభం సుకన్య, పెద్దారపు రమేష్‌, తుకారాం నాయక్‌, మంద రవి తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్‌ జర్నలిస్టు అసోసియేషన్‌ నూతన కమిటీ

ముషీరాబాద్‌: ముషీరాబాద్‌ వర్కింగ్‌ జర్నలిస్ట్‌ అసోసియేషన్‌ నూతన అధ్యక్షుడిగా బొల్లం శ్రీనివాస్‌, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్‌ వీరారెడ్డి ఎన్నికయ్యారు. అసోసియేషన్‌ సర్వసభ్య సమావేశం గురువారం రాంనగర్‌లోని రాజ్‌ ఫంక్షన్‌ హాల్‌లో జరిగింది. ఈ సమావేశంలో యూనియన్‌, జర్నలిస్టులకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించారు. ఇటీవల మరణించిన సీనియర్‌ జర్నలిస్టు భీమ్‌రావుకు సమావేశం ముందు సంతాపం తెలియజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అంబేడ్కర్‌ కళాశాలకు టెన్నికాయిట్‌ చాంపియన్‌షిప్‌



చాంపియన్‌షిప్‌ ట్రోఫీ అందుకుంటున్న అంబేడ్కర్‌ కళాశాల విద్యార్థులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఉస్మానియా యూనివర్సిటీ ఇంటర్‌ కాలేజ్‌ టెన్నికాయిట్‌ చాంపియన్‌షిప్‌ను బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ కళాశాల విద్యార్థులు సాధించారు. ఎస్‌ఎస్‌ఏవీపీఎంబి గ్రౌండ్‌లో సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ మహా విద్యాలయం తార్నాకలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో అంబేడ్కర్‌ కళాశాల చాంపియన్‌షిప్‌ సాధించింది. ఒకటోవ మ్యాచ్‌లో అంబేడ్కర్‌ కళాశాల బద్రుక కళాశాలపై రెండో మ్యాచ్‌లో ఆర్జీకేడీయా కళాశాలపై ఫైనల్‌ మ్యాచ్‌లో ఖైరతాబాద్‌ ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై అంబేడ్కర్‌ కళాశాల విజయం సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ ఎం.శేఖర్‌, అడ్మిన్‌ అధికారి కిరణ్‌, ఫిజికల్‌ డైరెక్టర్స్‌ టి. శ్రావణ్‌, పాండులు తెలిపారు. ఈ విజయం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. క్రీడాకారులకు మెడల్స్‌, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

ఆరంభ్‌ సూపర్బ్‌.!

అంబర్‌పేట: విద్యార్థులు ప్రతి అంశం కోసం సాంకేతికతపై ఆధారపడకుండా విషయ పరిజ్ఞానంపై దృష్టి సారించాల్సిన అవసరముందని ఉస్మానియా ఇంజినీరింగ్‌ కళాశాల డైరెక్టర్‌ ప్రొ. పవీ సుధా సూచించారు. చాలా మంది విద్యార్థులు ప్రతి విషయం కోసం సెల్‌ఫోన్‌లపై ఎక్కువ సమయం వెచ్చించి సమయాన్ని వృథా చేసుకుంటున్నారని అన్నారు. గురువారం నారయణగూడలోని అవంతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏంబీఏ, ఏంసీఏ విద్యార్థులు ఆరంభ్‌–25 పేరిట ఫ్రెషర్స్‌ డే ఆట్టహాసంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ఏంబిఏ, ఏంసీఏ విద్యార్థులకు పోటి ప్రపంచంలో విద్యార్థులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని ప్రతిభాతో అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విప్రో సంస్థ ప్రతినిధి పవన్‌కుమార్‌ గోదావరి, ఎచ్‌ఎంఏ అధ్యక్షులు కె.చంద్రశేఖర్‌, ఈటీఎక్స్‌ డైరెక్టర్‌ పీఎస్‌.నాగరాజు, ఆవంతి విద్యా సంస్థల చైర్మన్‌ ఆవంతి శ్రీనివాస్‌, ఎచ్‌ఆర్‌ డైరెక్టర్‌ వై.జయప్రద, ప్రిన్సిపాల్‌ ప్రొఫెసర్‌ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ఫ్రెషర్స్‌ డే వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ప్రొ. పీవీ సుధా



విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం

బీజేపీ డివిజన్‌ అధ్యక్షుల నియామకం

● పెండింగ్‌లో భోలక్‌పూర్‌ డివిజన్‌

● ఐదుగురిలో ఇద్దరు యాదవులకు చోటు



అడిక్‌మెట్‌,ముషీరాబాద్‌, కవాడిగూడ డివిజన్ల అధ్యక్షులు సాయికృష్ణ, కంచికుమార్‌, దిలీప్‌యాదవ్‌

ముషీరాబాద్‌: ముషీరాబాద్‌ నియోజకవర్గంలో సంస్థాగత నిర్మాణంపై దృష్టిపెట్టిన బీజేపీ బూత్‌ కమిటీలను, సభ్యత్వ నమోదు కార్యక్రమాలను విజయవంతం చేసి డివిజన్‌ అధ్యక్ష నియామక ప్రక్రియను పూర్తి చేసింది. గత వారం పది రోజులుగా అన్ని డివిజన్‌లలో రిటర్నింగ్‌ అధికారులు పర్యటించి డివిజన్‌ అధ్యక్ష స్థానం కోసం పోటీపడుతున్న వారి నుంచి అభిప్రాయాలను సేకరించింది. గురువారం పార్టీ నగర కార్యాలయం నుంచి అధ్యక్షుల ఎంపిక ప్రక్రియకు సంబంధించి ప్రకటన విడుదల చేసింది. మొత్తం ఆరు డివిజన్‌లకు గాను ఐదు డివిజన్‌ల అధ్యక్షులను ప్రకటించి భోలక్‌పూర్‌ అధ్యక్ష నియామకాన్ని వాయిదా వేసింది. అడిక్‌మెట్‌ డివిజన్‌ నుంచి సాయికృష్ణయాదవ్‌ రెండోసారి అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ స్థానం కోసం మాధవి, కిషోర్‌, విశ్వనాథశాస్త్రీ తదితరులు పోటీ పడ్డప్పటికీ సాయికృష్ణయాదవ్‌ వైపే పార్టీ పెద్దలు మొగ్గు చూపారు.


◆ ముషీరాబాద్‌ డివిజన్‌ నుంచి బి.లక్ష్మారెడ్డి, జె.ఆయుష్‌రాజ్‌లు పోటీపడ్డప్పటికి పార్టీ రిటర్నింగ్‌ అధికారులు ఏ.కంచిముదిరాజ్‌కే మొగ్గు చూపారు. ఆయననే నియమించారు. రాంనగర్‌ డివిజన్‌ నుంచి గడ్డం దశరథ్‌కుమర్‌ నియమితులయ్యారు. ఇక్కడ నుంచి శక్తిసింగ్‌, సతీష్‌, ఉపేంద్ర తదితరులు పోటీపడ్డప్పటికి వారికి నిరాశే ఎదురైంది.

◆ కవాడిగూడ డివిజన్‌ నుంచి సలంద్రి దిలీప్‌యాదవ్‌ నియమితులైయ్యారు. ఇక్కడ నుంచి ఏ.ప్రభాకర్‌, ఎం.కేశవరాజు, టి.సూర్యనారాయణగౌడ్‌ తదితరులు పోటీపడ్డప్పటికి అధ్యక్ష స్థానం వారికి వరించలేదు. ఇక గాంధీనగర్‌ డివిజన్‌ నుంచి ఉల్లి నవీన్‌కుమార్‌ నియమితులైయ్యారు. ఇక్కడ నుంచి ఎం.ఉమేష్‌, సత్యం, ఎస్‌.నర్సింహ్మా, ఆనంద్‌ తదితరులు పోటీపడ్డప్పటికి వారికి నిరాశే ఎదురైంది.

వాయిదా పడ్డ భోలక్‌పూర్‌...

భోలక్‌పూర్‌ డివిజన్‌ అధ్యక్షుడి నియామకం వాయిదా వేశారు. రెండుమూడు రోజుల్లో ఈ డివిజన్‌ అధ్యక్ష నియామకం కూడా జరుగుతుందని అసెంబ్లీ కన్వీనర్‌ రమేష్‌రామ్‌ తెలిపారు. ఇక్కడ నుంచి పలువురు పోటీపడుతున్నప్పటికి డివిజన్‌లో ఉన్న గ్రూప్‌ తగాదాలను తీర్చి పార్టీని ఏకతాటి మీదకు తీసుకువచ్చే సమర్థ నాయకత్వం అధిష్టానానికి కనిపించడం లేదు. ముఖ్యంగా 35–40 సంవత్సరాల లోపు వారే అధ్యక్ష స్థానం కోసం అర్హులు అనే నిబంధన ఉండడంతో బిజ్జి కనకేష్‌ అనర్హతగా ఉన్నారు. అయినప్పటికి ఎం.విశ్వేశ్వరయ్య, ఎం.ప్రభాకర్‌, వి.రాజశేఖర్‌, కె.భరత్‌కుమార్‌ తదితరులు ఇక్కడ అధ్యక్ష స్థానం కోసం పోటీపడుతున్నారు.





రాత్రి హడావిడి.. తెల్లారే సరికి పరారీ!

రత్నానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్‌ వింత పోకడ



గురువారం తెల్లారే సరికి ఏర్పాటు చేసిన పైపులు తొలగించిన దృశ్యం

నల్లకుంట: రత్నానగర్‌ బస్తీలోని స్ట్రీట్‌ నం.6లో ఏడాది క్రితం డ్రైనేజీ పైపులైన్‌ పనుల కోసం రోడ్డును తవ్వారు. పనులు పూర్తయి ఏడాది గడిచినా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదు. బస్తీ అసోసియేషన్‌ ప్రతినిధులు పలుమార్లు కాంట్రాక్టర్‌ను నిలదీయగా గత నెల 2వ తేదిన సీసీ రోడ్డు నిర్మాణం కోసం రోడ్డును తవ్విపోశారు. ఆ తర్వాత రోడ్డు నిర్మాణం చేపట్టకుండా కాంట్రాక్టర్‌ మొహం చాటేశాడు. విసిగిపోయిన బస్తీ వాసులు సమస్యను సాక్షి దృష్టికి తీసుకు వచ్చారు.

◆ ఈ క్రమంలో ఈ నెల 8న 'అధికారుల అలసత్వం – కాంట్రాక్టర్‌ నిర్లక్ష్యం' పేరిట సాక్షి దిన పత్రికలో ఓ కథనాన్ని ప్రచురితమైంది. దీంతో స్పందించిన జీహెచ్‌ఎంసీ అధికారులు, సదరు కాంట్రాక్టర్‌ బస్తీకి వచ్చి ఈ రోజు రాత్రి సీసీ రోడ్డు నిర్మాణం చేపడతాం చెప్పారు. అనుకున్నట్టుగానే కంకర సిమెంట్‌ రెడీ మిక్సర్‌ను ఆ ఇరుకైన ఆ వీధిలోకి తరలించేందుకు అదే రోజు రాత్రి పైపులు తెప్పించి బిగించారు. గురువారం తెల్లవారే లోగా రోడ్డు నిర్మాణ పూర్తి చేస్తామని కాంట్రాక్టర్‌ చెప్పాడు.

◆ కాంట్రాక్టర్‌ సమాచారం మేరకు జీహెచ్‌ఎంసీ ఏఈతో పాటు బస్తీ పెద్దలే అక్కడికి చేరుకున్నారు. అనుకున్నట్టుగానే ఓ ట్రాక్టర్‌లో పైపులు తెప్పించి రోడ్డుపై పరిచారు. ఆ తరువాత ఏం జరిగిందో ఏంటో తెలియదు, అర్ధరాత్రి సమయంలో రెడీ మిక్స్‌ రావడంలేదంటూ అక్కడ పైపులు భిగించిన కూళీలు తిరిగి పైపులను విప్పుకొని అక్కడి నుంచి వెళ్లిపోయారు. జీహెచ్‌ఎంసీ ఏఈ, బస్తీ అసోసియేషన్‌ ప్రతినిధులు ఉదయం వరకు వేచి చూసి ఇక చేసేదేమి లేక అక్కడి నుంచి వెళ్లిపోయారు.

◆ కాంట్రాక్టర్‌కు ఫోన్‌ చేస్తే స్పందించడం లేదని రత్నానగర్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు ఎంటీ. కిశోర్‌కుమార్‌, ప్రతినిధి నర్సింగ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామంటే నిద్రాహారాలు మానుకుని రాత్రి మొత్తం మేల్కొని ఉన్నామని, తీరా ఉన్నట్టుండి కూలీలు పరిచిన పైపులు విప్పుకొని తీసుకుని వెళ్లిపోయారన్నారు. కాంట్రాక్టర్‌ ఎంత బతిమిలాడినా ఆ పైపులు తీసుకొచ్చిన వాళ్లు వినిపించుకోకుండా పైపులు విప్పుకొని పోవడం బాధాకరమని అన్నారు. అనంతరం రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని చెప్పి వెళ్లిన కాంట్రాక్టర్‌ ఆ తరువాత ఫోన్‌ చేస్తే కనీసం స్పందించలేదని తెలిపారు. ఇది సరైనది కాదని బస్తీ అసోసియేషన్‌ ప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు.



రత్నానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణం కోసం బుధవారం రాత్రి పైపులు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

19దళిత కుంటుంబాలకు ఇళ్లు కేటాయించాలి

చిక్కడపల్లి: శ్రీస్వామి వివేకానందనగర్‌ బస్తీలోని 19 దళిత కుంటుంబాల ఇళ్లను కూల్చి ఏడాదయ్యిందని వెంటనే ఇళ్లను కేటాయించి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆర్‌డీఓ పి.సాయిరామ్‌, ముషీరాబాద్‌ తహసీల్దార్‌ ప్రతాప్‌సింగ్‌ను గాంధీనగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ పావనివినయ్‌కుమార్‌ కోరారు. ఈ విషయమై గురువారం సాయంత్రం ముషీరాబాద్‌ తహసీల్దార్‌ కార్యాలయంలో ఆర్‌డీఓ , తహసీల్దార్‌లతో కలసి ఆమె సమస్యపై సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గతేడాది పేదల ఇళ్లను ఉన్నపలంగా కూల్చివేయడంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పేదలకు ఇళ్లు కేటాయించేందుకు కలెక్టర్‌ సానుకూలంగా ఉన్నారన్నారు. వివరాలతో కూడిన సమగ్రనివేదికను పంపిస్తున్నామని చెప్పారన్నారు. అతి త్వరలో పేదలకు ఇళ్లు కేటాయించేలా సత్వర చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్‌ పార్లమెంట్‌ జాయింట్‌ కన్వీనర్‌ వినయ్‌కుమార్‌, బస్తీవాసులు ఎంబీ కృష్ణ, జ్ఞానేశ్వర్‌, ఆనంద్‌రావు తదితరులు పాల్గొన్నారు.